చాకలి ఐలమ్మకు నివాళి



సికింద్రాబాద్: మెట్టుగూడ కూడలిలో మంగళవారం తెలంగాణా సాయుధ పోరాల యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీజేపీ రాష్ట్ర నాయకులు ఆనంద్‌గౌడ్, కందాడి నాగేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కనకట్ల హరి, ఆకారపు రమేశ్, సరోజ, అనూష, రాజమణి, సర్వేష్ పాల్గొన్నారు.

అభినందనలు



అడ్డగుట్ట: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌ను అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ దాడిగ సందీప్, గంట రాజుసాగర్, సురేష్, అనంత కృష్ణారావు, భూపతి హరి, నవీన్, సాయి చందర్ తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాటానికి నాంది ఐలమ్మ

రసూల్‌పురా: భూమికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తొలి భూపోరాటానికి నాంది పలికి భూస్వాములను ఎదిరించి మహిళాలోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత చాకలి(చిట్యాల) ఐలమ్మ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మడ్‌ఫోర్ట్ ధోబీఘాట్ వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీగణేష్, బీఆర్ఎస్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్ తదితరులు మంగళవారం వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బౌద్ధనగర్: చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని బౌద్ధనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్‌గౌడ్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు శంకర్, బాలయ్య, కృష్ణ, దత్తు, సత్యనారాయణ, అజయ్, శ్యామ్‌కుమార్, సతీష్, ఓములు, సురేష్, యాదగిరి, సుబ్బారావు, సత్యనారాయణ, బట్టల శ్రీను, విశ్వనాథ్, వెంకటేష్, నర్సింగ్‌రావు, సారధి తదితరులు పాల్గొన్నారు.

లాలాపేట: చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై పెట్టాలనీ పలువురు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రజక వృత్తిదారుల ఆధ్వర్యంలో మంగళవారం తార్నాక చౌరస్తాలో ఐలమ్మ 39వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి మరియాల గోపాల్ ముఖ్య తిధిగాగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి రాపర్తి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, ఆర్ తిరుపతి, మల్లేష్, రాజు, నాగేశ్, వెంకట్రాజు, నర్సింగరావు, కాశన్న, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



మడ్‌ఫోర్ట్ ధోబీఘాట్ వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్



తార్నాక చౌరస్తాలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



బౌద్ధనగర్‌లో చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

ఆధునిక చికిత్సతో షోల్డర్ సమస్యకు చెక్

సనత్‌నగర్: ఆర్థోపెడిక్ రంగంలో వస్తున్న ఆధునిక మార్పుల ఆధారంగా భుజం గాయాలు, ఫ్రాక్చర్స్, కండరాలు దెబ్బతినడం, ఫ్రోజన్ షోల్డర్ వంటి సమస్యలను సులువుగా అధిగమించవచ్చని బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ షోల్డర్ సర్జన్ చీఫ్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆస్పత్రిలో మంగళవారం బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 'షోల్డర్ సమస్యలకు ఆధునిక శస్త్ర చికిత్సలు' అనే అంశంపై లైవ్ సర్జరీతోపాటు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ భుజాలకు సంబంధించి ఫ్రోజన్ షోల్డర్, కండరాల గాయాలు, ఫ్రాక్చర్స్, రొటేట్ కప్ మజిల్స్ దెబ్బతినడం వంటి సమస్యలను ఆధునిక చికిత్స విధానాలైన ఆర్థోస్కోపీ, ఎండోస్కోపీలతో సరిజేయవచ్చన్నారు. ఈ విధానాల వల్ల వెంటనే కోలుకోవడంతోపాటు తిరిగి స్పోర్ట్స్ ఆడేందుకు కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని వివరించారు. వర్క్‌షాప్‌లో ఆస్ట్రేలియాకు చెందిన షోల్డర్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ అనీస్‌గుప్తా ప్రసంగించారు. కార్యక్రమంలో కిమ్స్ సన్‌షైన్ రోబోటిక్ జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్, కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ ఆర్థోస్కోపీ సర్జన్ డాక్టర్ కుశాల్‌తో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి 80 మంది శస్త్ర చికిత్సా నిపుణులు పాల్గొన్నారు.



సమావేశంలో బేగంపేట కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ షోల్డర్ సర్జన్ చీఫ్ డాక్టర్ చంద్రశేఖర్

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

సనత్‌నగర్: టమాటా కిలో రూ.25, నల్ల వంకాయ 50, పొడుగు వంకాయ 35, బెండకాయ 50, పచ్చిమిర్చి 40, బజ్జీమిర్చి 65, క్యాప్సికమ్ 60, పచ్చకాకర 38, పందిరి బీర 55, క్యాబేజీ 15, క్యారెట్ 60, దొండ 40, గుండుబీన్స్ 80, గింజ చిక్కుడు 95, గోకరకాయ 50, కీర 26, దోసకాయ 23, బీట్‌రూట్ 28, ఉల్లిగడ్డ 44, ఆలుగడ్డ 38, చామగడ్డ 45, మొరంగడ్డ 65, కందగడ్డ 70, సొరకాయ 17, పొట్లకాయ 23, అరటికాయ 11, మునగకాయ 5–6, ముల్లంగి రూ.5–6. ఈ ధరలు బుధవారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

శుభాకాంక్షలు



లాలాపేట: తార్నాక డివిజన్ మాణికేశ్వర్ నగర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ లాజరస్, సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి, గండికోట వెంకటేష్, లింగయ్య, జైదీప్, అశోక్ తదితరులున్నారు.

అమీర్‌పేట్ బస్టాప్ మార్పు

సాక్షి, సిటీబ్యూరో: ఎస్సార్‌నగర్ నుంచి అమీర్‌పేట్ వైపు వెళ్లే మార్గంలో ఉన్న బస్టాప్‌ను మెట్రో స్టేషన్ వద్దకు మార్చనున్నారు. స్వర్ణజయంతి కాంప్లెక్స్ వద్ద ఉన్న బస్టాప్ వద్దకు మెట్రో ప్రయాణికులు చేరుకోవడం కష్టంగా ఉంది. సిటీ బస్సుల్లోంచి మెట్రోకు మారేందుకు కూడా ప్రయాణికులు ఇబ్బందిపడాల్సి వస్తోంది. దీంతో మెట్రో, సిటీ బస్ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు బస్టాపును మార్చాలని హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (హుమ్టా) ప్రతిపాదించింది. ఈ మేరకు హుమ్టా ఎండీ జీవన్‌బాబు మంగళవారం హైదరాబాద్ మెట్రో రైల్, ట్రాఫిక్, ఆర్టీసీకి చెందిన అధికారులతో కలిసి అమీర్‌పేట్ మెట్రో స్టేషన్ ప్రాంతాన్ని పరిశీలించారు. మెట్రో స్టేషన్లకు లాస్ట్‌మైల్ కనెక్టివిటీ కోసం నాన్ మోటరైజ్డ్ సర్వీసులను అందుబాటులోకి తేవాలనే ప్రతిపాదన ఉందన్నారు. ఈ క్రమంలోనే ఇంటర్‌చేంజ్ స్టేషన్ అయిన అమీర్‌పేట్ మెట్రో చుట్టుపక్కల ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. దశలవారీగా మిగతా స్టేషన్లపై దృష్టి సారిస్తామన్నారు.

మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు పోస్టర్ ఆవిష్కరణ

రాంగోపాల్‌పేట్: వైఎంసీఏ గ్రేటర్ హైదరాబాద్, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించనున్న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు పోస్టర్‌ను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సుజీవ్ డిన్ను, జవహర్ కెనడీ, రెవరెండ్ నవీన్ చిట్టి, రెవరెండ్ జాన్సన్ డేవిడ్, జేమ్స్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాసులు

పద్మారావునగర్: ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని చిలకలగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాసులు ఆటో డ్రైవర్లకు సూచించారు. పద్మారావునగర్ ప్రధాన రహదారిలోని ఆటోస్టాండ్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఆటోడ్రైవర్ తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లవద్దని సూచించారు. రాంగ్‌సైడ్‌లో ఆటోలను నడపరాదన్నారు. రోడ్డుపై ప్రమాదాలు లేకుండా ఆటోలను నడుపుతూ మీ ప్రాణాలతోపాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించనివారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కార్యక్రమంలో అనేకమంది ఆటో డ్రైవర్లతోపాటు ఏఎస్ఐ మహేంద్రమణి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు

అలరిస్తున్న రథాలు



సికింద్రాబాద్: గణపతి విగ్రహాల నిమజ్జనోత్సవాల్లో భాగంగా శోభాయాత్రల్లో వినియోగించే రథాలు,దేవతామూర్తుల విగ్రహాలు నగరంలోని అన్ని రహదారులపై దర్శనం ఇస్తున్నాయి. ఈసారి అయోధ్య బాలరాముడి విగ్రహాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. చిలకలగూడ ప్రధాన రహదారికి ఇరువైపుల నిలిపిన దేవతామూర్తుల విగ్రహాలు సందర్శకులకు కనువిందు చేస్తున్నాయి.

ప్రభుత్వ భూములను పరిరక్షించండి

కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని స్థానిక కార్పొరేటర్ సామల హేమ కోరారు. ఈ మేరకు మంగళవారం ముషీరాబాద్ తహసీల్దార్ రాణాప్రతాప్ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఆమె మాట్లాడుతూ నామాలగుండు పాత వార్డు కార్యాలయం, వారాసీగూడ నుంచి పార్శీగుట్టకు వెళ్లేదారిలో చేపలు విక్రయిస్తున్న ఖాళీ ప్రభుత్వ స్థలాల్లో కొంత భాగాన్ని ఇప్పటికే కొందరు ఆక్రమిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ సమస్యపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ గారిని కోరారు.

15న ఐనోన్ చర్చి వార్షికోత్సవం

లాలాపేట: తార్నాకలోని ఐనోన్ చర్చి అండ్ మినిస్ట్రీస్ 35వ వార్షికోత్సవాలను ఈ నెల 15న నిర్వహిస్తున్నట్లు ఐనోన్ చర్చి వ్యవస్థాపకులు రెవరెండ్ ఆర్.విలియం కేరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాచారం హెచ్ఎంటీ సమీపంలోని ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో సాయంత్రం 5:30 గంటలకు ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం ప్రేమవిందు ఉంటుందని పేర్కొన్నారు.

'కాశీవిశ్వనాథ' హుండీ లెక్కింపు

రాంగోపాల్‌పేట్: రెజిమెంటల్ బజార్‌లోని కాశీ విశ్వనాథస్వామి దేవాలయ హుండీని మంగళవారం లెక్కించారు. రూ. 1,86,056 ఆదాయం లభించింది. ఈవో మహేందర్‌గౌడ్, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి, చైర్మన్ అజయ్‌కుమార్, సభ్యులు రాము, వెంకటేష్, నర్సింహ, శ్రీను శ్రీనివాస సేవా సమితి సభ్యులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. శ్రావణ మాసం సందర్భంగా సేకరించిన పసుపు బియ్యం, కొబ్బరి కుడకలు విక్రయించడం ద్వారా మరో రూ.30 వేల ఆదాయం లభించిందని ఈవో తెలిపారు.

'లహరి' సంస్థకు వినియోగదారుల కమిషన్ మొట్టికాయలు

సిటీ కోర్టులు: ఫొటోఫ్రేమ్ కోసం డబ్బు వసూలు చేసి అనుకున్న సమయం కంటే ఆలస్యంగా డెలివరీ చేయడమే కాకుండా పూర్తిగా పాడైపోయిన ఫొటోతో పగిలిపోయిన ఫ్రేమ్ ఇచ్చిన లహరీ ఆర్ట్ గ్యాలరీ సంస్థపై హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్–1 మండిపడింది. సికింద్రాబాద్‌లోని సూర్యనగర్‌కు చెందిన రుద్రచైతన్య అనే వినియోగదారుడు చెల్లించిన రూ.2,300 డబ్బుతో పాటు రూ.వెయ్యి నష్టపరిహారం, కోర్టు ఖర్చులకు మరో రూ.వెయ్యి అందజేయాలని ఆ సంస్థను కమిషన్ ఆదేశించింది. ఈ మేరకు హైదరాబాద్–1 కమిషన్ అధ్యక్షురాలు ఉమా వెంకట సుబ్బ లక్ష్మీ, సభ్యులు లక్ష్మీప్రసన్న, మాధవిలతతో కూడిన బెంచ్ ఇటీవల తీర్పునిచ్చింది. నష్టపరిహారాన్ని 45 రోజుల్లోపు అందజేయాలని ఆదేశాలు జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

అమీర్‌పేట: మట్టి గణపతులకు ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అమీర్‌పేట తహసీల్దార్ పి.పద్మసుందర్ అన్నారు. రాయల సేవా సమితి మట్టి వినాయక మండప నిర్వాహకులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించి సత్కరిస్తోంది. ఇందులో భాగంగా సంకటహర గణేష్ సమితి నిర్వాహకుడు పానుగంటి రమేష్‌కుమార్‌కు తహసీల్దార్ చేతుల మీదుగా మంగళవారం జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపకులు ఆర్.సి.కుమార్, సభ్యులు ఆర్.విజయశ్రీ,అమరేశ్వరి, కావ్య, టీవీఎస్ రెడ్డి, సత్యనారాయణయాదవ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సనత్‌నగర్: బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీకి చెందిన అబ్దుల్ జలీల్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.31 వేల ఆర్థిక సహాయం మంజూరైంది. మంగళవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయం వద్ద జలీల్ భార్యకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బేగంపేట బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ అధ్యాపకురాలికి సన్మానం

సనత్‌నగర్: జాతీయ ఉత్తమ అధ్యాపకురాలిగా పురస్కారం అందుకున్న బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ మృదులను కళాశాల అధ్యాపకులు మంగళవారం సన్మానించారు. తెలుగు, సంస్కృతి, హిందీ భాషా విభాగాల ఆధ్వర్యంలో మృదులను పూలమాల శాలువాతో సత్కరించారు.

బీఆర్ఎస్ నేత డొమినిక్ ఆంథోని మృతి



బన్సీలాల్‌పేట్: బన్సీలాల్‌పేట్ డివిజన్ న్యూబోయిగూడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డొమినిక్ ఆంథోని(60) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ న్యూబోయిగూడలోని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఓ మంచి నాయకున్ని బీఆర్ఎస్ కోల్పోయిందని,డోమినిక్ మరణం బాధాకరమని తలసాని అన్నారు. నివాళులు అర్పించినవారిలో బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, రాజేందర్, ప్రేమ్‌కుమార్, వెంకటరమణ, రాజు, థామస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధువుల అశ్రునయనాల మధ్య డొమినిక్ అంత్యక్రియలు జరిగాయి.

రైల్లోంచి జారిపడి వ్యక్తి దుర్మరణం

సికింద్రాబాద్: కదులుతున్న రైలు ఎక్కబోయి ప్రమాదవశాత్తు జారిపడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ... బిహార్‌కు చెందిన ధీరజ్‌కుమార్ (28) తన తమ్ముడితో కలిసి 15 రోజుల క్రితం ఉపాధి కోసం నగరానికి వచ్చాడు. అంతలోనే ధీరజ్‌కుమార్ అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో తిరిగి బిహార్ వెళ్లేందుకు మంగళవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు తన తమ్ముడితో కలిసి వచ్చాడు. తను వెళ్లాల్సిన రైలు కాజీపేట నుంచి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ 1వ నెంబర్ ప్లాట్‌ఫామ్‌కు చేరుకుంటున్న సమయంలోనే రైలు ఎక్కేందుకు ప్రయత్నించాడు. దీంతో జారి పడి తీవ్రంగా గాయపడ్డ ధీరజ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

సికింద్రాబాద్: ఓ గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో మంగళవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... రైల్వేస్టేషన్ 6/7 ప్లాట్‌ఫామ్‌పై ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నట్టు సమాచారం అందుకుని ఘటనాస్థలానికి వెళ్లిన పోలీసులు సదరు వ్యక్తి అప్పటికే అనారోగ్యంతో మృతి చెందినట్టు గుర్తించారు. సుమారు 65 సంవత్సరాల వయసు కలిగిన మృతుడి వివరాలు లభించలేదు. ఒంటిపై తెల్లని రంగు టీషర్టు, లుంగీ ఉన్నట్టు పోలీసులు తెలిపారు. కుడిచేతిపై వెంకటేశ్ అని పచ్చబొట్టు వేసి ఉందన్నారు. మరిన్ని వివరాలకు 87126 58581 నెంబరులో సంప్రదించాలని పోలీసులు కోరారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్: సికింద్రాబాద్–సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్ల మధ్య గల ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మంగళవారం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం... రైల్వే ట్రాక్ వద్ద మృతదేహం సమాచారం అందుకుని ఘటనాస్థలానికి వెళ్లిన మృతుడి వివరాలు లభించలేదు. సుమారు 55 సంవత్సరాల వయసున్న అతడి ఒంటిపై నల్లనిరంగు ప్యాంటు, మెరూన్ కలర్ గల్లా నిండు చొక్కా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. వివరాల కోసం 87125 68516 నెంబరులో సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.

గణనాథులకు పూజలు

భక్తుల కోలాహలం...అన్నదాన కార్యక్రమాలు... యువత కేరింతలు... లడ్డూ వేలంపాటలతో వినాయక మండపాలు సందడిగా మారాయి. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్, అమీర్‌పేట్, బేగంపేట్, రాంగోపాల్‌పేట్, బన్సీలాల్‌పేట్ ప్రాంతాల్లో గణనాథుడు పూజలందుకుంటున్నాడు. పలుచోట్ల గణేశుడి విగ్రహాలను డప్పు దరువుళ్ళు, మంగళ వాయిద్యాల నడుమ నిమజ్జనానికి తరలించారు.



సెకండ్ బజార్‌లో గణేశుడికి పూజలు చేస్తున్న బీజేపీ నాయకురాలు మాధవీలత



సనత్‌నగర్ సుభాష్‌నగర్‌లో.. కొలను బాల్‌రెడ్డి, సురేష్‌గౌడ్ తదితరులు



గణేశ్ మండపం వద్ద పూజలో పాల్గొన్న టీఎన్ శ్రీనివాస్ తదితరులు



రెజిమెంటల్‌బజార్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక



సిద్ధి వినాయక ఫ్రెండ్స్ మండపంలో బేగంపేట ఏసీపీ కృష్ణమూర్తి, ఎస్ఐ నాగరాజు పూజలు



బోకేగూడ మండపం వద్ద అన్నదానంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నేత డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి



సనత్‌నగర్ లింగయ్యనగర్‌లో అన్నదాన కార్యక్రమంలో వెల్లాల రామ్మోహన్



జెక్ కాలనీ భద్ర రెసిడెన్సీలోని మండపంలో పూజ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు



జెక్ కాలనీ లక్ష్మీనివాస్ అపార్ట్‌మెంట్ గణనాథున్ని దర్శించుకున్న కోట నీలిమకు జ్ఞాపికను అందజేస్తున్న చక్రధర్‌యాదవ్





మోడల్ కాలనీలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు